
# నలుదిక్కులు

జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక    ప్రతిక్షణం - ప్రజల పక్షం

హైదరాబాద్    సంపుటి : 01    సంచిక : 10    శనివారం 08 -11- 2025    ఎడిటర్ : వీరయ్య బొబ్బిళ్ళపాటి.    పేజీలు : 8    వెల : 4


# బ్రహ్మంగారిమఠంలో భూ ప్రక్షాళన యజ్ఞం ప్రారంభం

- 14 వేల ఎకరాల ఆక్రమణలపై సర్వేకు శ్రీకారం
- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది మీటింగ్
- ఒక్కో గ్రామానికి ఒక్కో టీమ్ ఏర్పాట్లు, పేదలకు న్యాయం లక్ష్యం

కడప జిల్లా నవంబర్ 7 (నలుదిక్కులు) బ్రహ్మంగారిమఠం మండలంలో భూములపై నెలకొన్న ఆక్రమణలను సరిచేసేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా రంగంలోకి దిగారు.మండలంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర సమీక్ష జరిపేందుకు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, స్పెషల్ ఆఫీసర్ శిరీష, తహసిల్దార్ కార్తీక్, అలాగే మండలంలోని రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో భూముల ఆక్రమణలు విస్తారంగా జరిగాయి. ఈ పరిస్థితికి తెరదించాల్సిన సమయం ఆసన్నమైందని. భూమిలేని పేదలకే ప్రభుత్వ భూములు ఇవ్వాలన్నది నా సంకల్పం. ఇందుకోసం ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభించామని అన్నారు.ప్రభుత్వ భూముల పట్ల కొన్ని వర్గాలు దశాబ్దాల పాటు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పాటు అనధికార ఆక్రమణలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఇక భూములపై ఎవరి దందా నడవదు. లెక్క తేల్చి తీరుతానని ఎమ్మెల్యే గట్టి హెచ్చరిక జారీ చేశారు.మండలవ్యాప్తంగా సుమారు 14 వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్నట్లు ప్రాథమిక లెక్కలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాల ఆధారంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రత్యేక సర్వే బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి బృందంలో ఒక వీఆర్వో, ఒక సర్వేయర్, ఒక వీఆర్ఏ ఉండి, ఆక్రమిత భూముల సరిహద్దులు, రికార్డులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలిస్తారని తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తయ్యాక, అసలైన భూమిలేని ప్రజలకు యజమాన్య హక్కులు కట్టబెట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ



బృందాలు ఫీల్డ్‌లోకిమొత్తం 20 రెవెన్యూ టీమ్‌లు ఏర్పాటు చేసి, ప్రతి టీమ్ ఒక్కో గ్రామంలో ఆక్రమణలను గుర్తించి లెక్క తేల్చే విధంగా ప్రణాళిక సిద్ధమైంది.ఈ బృందాలపై మండల తహసిల్దార్, ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో సర్వే జరుగుతుందని ఆక్రమణదారులు ఎవరైనా రాజకీయ ప్రభావం కలిగినవారైనా ఉపేక్ష ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల ప్రయోజనార్థం చేపట్టిన ఈ కార్యక్రమంపై కొందరు వర్గాలు చేస్తున్న దుష్ప్రచారంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.ఇలా చేస్తే ఓట్లు తగ్గుతాయన్న భయంతో కూర్చోను. పేదల కోసం చేస్తే దుష్ప్రచారం చేసే వారు సిగ్గుపడాలి. చట్టపరంగా అవసరమైతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.అయితే ప్రజల మద్దతు తనకు ఉంది, పేదల ఆశీర్వాదం తమకు అండగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల్లో ఆశలు, అధి పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా సమీక్షలో పాల్గొనడంతో రెవెన్యూ సిబ్బందిలో చైతన్యం నెలకొంది. ఇప్పటికే పలు గ్రామాల్లో ఇప్పటికే సర్వే సన్నాహాలు ప్రారంభమయ్యాయి.మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షిస్తూ దశాబ్దాలుగా భూమి దందాలు చూస్తున్నాం, ఇప్పుడు నిజంగా మార్పు వస్తుందని ఆశిస్తున్నాం" అంటూ చర్చలు మొదలుపెట్టారురాయలసీమ ప్రాంతంలో తరచుగా భూముల వివాదాలు, ఆక్రమణలు, దందాలు వార్తల్లోకి వస్తుంటాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం మండలంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించిన ఈ భూ ప్రక్షాళన కార్యక్రమం విస్తృత చర్చకు దారితీసింది. భూముల దందాలకు చెక్ పెట్టే ఈ ప్రయత్నం నిజంగా ప్రజల హక్కుల రక్షణలో మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.భూమిలేని పేదలకే ప్రభుత్వం ఇచ్చిన భూములు ఇవ్వడం న్యాయం.రాజకీయాలు కాదు ఇది పేదల జీవనాధార యజ్ఞం,అని పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు

# విద్య కోసం వీధుల్లోకి

- గ్రీస్‌లో విద్యార్థుల భారీ నిరసనలు
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మద్దతు

ఏథెన్స్ నవంబర్ 7 (నలుదిక్కులు) విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. " విద్య కోసం వీధుల్లోకి" నినాదంతో రాజధాని ఏథెన్స్‌తోపాటు దేశవ్యాప్తంగా 40 నగరాల్లో గురువారం ర్యాలీలు నిర్వహించారు. ఏథెన్స్‌లో లక్షల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన జరిగింది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరసనల్లో భాగస్వాములయ్యారు. ఫిబ్రవరిలో ఎన్నికైన దేశ అధ్యక్షుడు తసౌలాస్ అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాలను వారు వ్యతిరేకిస్తున్నారు. విద్య వస్తువు కాదు, మార్కెట్ ప్రయోజనాలకు బదులుగా సమాజ ప్రయోజనాల కోసం, విజ్ఞానం కోసం చదువు వుండాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సిబ్బంది కొరతతో ప్రమాణాలు దిగజారుతున్నాయని, తక్షణమే టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెరిగిపోయిందని, అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్నామని



మీడియాకు వివరించారు. ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణలు విద్యను ఆధునీకరించకపోగా పేదలకు విద్య దూరమైపోయిందని ఉపాధ్యాయ యూనియన్లు విమర్శించాయి. సరిపడా తరగతి గదులు లేవని, భవనాలు శిథిలమైపోయి పనికిరాకుండా పోయాయని, పాఠశాలల విలీనం పేరుతో 10 కిలోమీటర్ల దూరంలోకి పాఠశాలను తరలించారని, దాంతో రవాణా ఖర్చులు పెరిగాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాయి. 'మా విద్య ప్రభుత్వానికి అనవసర ఖర్చు, మా కలలు వారికి ఖర్చు, అందుకే విద్యావసరాలకు నిధులు కేటాయించకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుంది. మేము పోరాటాన్ని నేర్చుకున్నాం. విద్య కోసం, మెరుగైన అవసరాలకోసం పారాటం కొనసాగిస్తామని' విద్యార్థి సంఘాలు ప్రకటించాయి.


# లిక్కర్ పార్టీలు పోయే డ్రగ్స్ పార్టీలు ఎక్కువయే.

- పట్నం నుంచి పల్లెటూరుకు మాకాం వేస్తున్న డ్రగ్స్ కల్చర్
- ప్రభుత్వం పోలీసు వారు ఎన్ని కౌన్సిలింగ్ లు ఇస్తున్న పెడచెప్పిన పెడుతున్న యువకులు
- అపార్ట్‌మెంట్లో ఇద్దరమ్మాయిలు, ఇద్దరబ్బాయిలు ఫుల్లుగా డ్రగ్స్ తీసుకుని ప్రాణాలు పోగొట్టుకునే

రాజేంద్రనగర్ నవంబర్ 7 (నలుదిక్కులు) మత్తు ప్రాణాలు తీస్తుంది దాని జోలికి వెళ్తుద్దు మీతో పాటు మీ కుటుంబాన్ని కూడా బజారున పడేస్తుంది బంగారం లాంటి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు అంటూ ఎన్నిసార్లు చెప్పినా కొందరు పెడచెవిన పెడుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకా మరికొందరైతే ఏకంగా ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు అనే మాట వాస్తవం తాజాగా ఓ యువకుడు డ్రగ్స్ ఓవర్ డోస్‌తో మృతి చెందడం కలకలం రేపింది.. మరో యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో కలకలం రేపింది.మోతాదుకు మించి డ్రగ్స్ తీసుకోవడంతో ఓ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి శివరాంపల్లి కెన్వర్త్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 805 లో గత కొంతకాలంగా అహ్మద్ అలీ అతని స్నేహితుడు.. మరో ఇద్దరు యువతులు లివింగ్ రిలేషన్షిప్ లో నివసిస్తున్నారు. గతరాత్రి అహ్మద్ అలీ (28) అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే ఈ




విషయాన్ని గమనించిన స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు పోలీసుల సంఘటన స్థలానికి చేరుకునే వరకు అహ్మద్ అలీ మృతి చెంది ఉన్నాడు.మరో యువతి అపస్మారక స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.బివిచారణలో భాగంగా గత రాత్రి అహ్మద్ అలీతోపాటు మరో యువకుడు ఇద్దరు యువతులు డ్రగ్స్ పార్టీ నిర్వహించుకున్నట్లుగా పోలీసులు తెలుసుకున్నారు. అధికంగా డ్రగ్స్ వాడడం వల్లే అహ్మద్ అలీ మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.. అనుమానాస్పద మృతికి కింద కేసు నమోదు చేసిన రాజేంద్ర నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అహ్మద్ అలీ మొబైల్ టెక్నీషియన్ పనిచేస్తున్నాడు. అపార్టెంట్‌మెంట్‌లో డ్రగ్స్ సేవించిన అలీ, మరో యువతి ఆ తర్వాత అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు పోలీసులు



తెలిపారు.

# కష్టాల్లో పంచాయతీ కార్యదర్శులు

## ▶▶కాతాల్లో డబ్బులు లేకున్నా పాలన నెట్టుకొస్తున్న వైనం.

## ▶▶పట్టింపులేని పంచాయతీ ప్రత్యేక అధికారులు.




భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7,(నలుదిక్కులు) గ్రామ కార్యదర్శులు కష్టాల కడలిలో కొట్టు మిట్టాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి పల్లె పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బుల్లేక పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోంది. మరోవైపు నిధులగండం అభివృద్ధికి ఆటంకంగా మారింది. విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.సకాలంలో నిధులు రాక కార్యదర్శుల ఇబ్బందులుగ్రామంలో ఏ పని కావాలన్నా సర్పంచులు వారే ముందుగా ఖర్చు చేసి తర్వాత బిల్లులు డ్రా చేసుకునేవారు. సర్పంచుల తర్వాత భారం పంచాయతీ కార్య దర్శులపై పడింది. మండలం లోపనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సొంతంగా రూ. లక్షలలో ఖర్చు చేశారు. మరికొందరు వారి వేతనాలు విడుదల కాగానే అందులో నుంచి వెచ్చిస్తు న్నారు, ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్ ఖర్చులు, నీటి కోసం మోటార్లు వంటి పనులకు కార్య దర్శులే సొంతంగా ఖర్చు చేశారు. ఈ విషయం ఉన్నతాది, కారులకు కూడా తెలుసు, ఖాతాల్లో డబ్బులు లేకున్నా పాలనను ముందుకు నెట్టుకొస్తున్న నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడం తో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యదర్శులురామ పంచాయతీ కార్యాలయము ఆవేదన చెందుతున్నారు .పట్టింపులేని ప్రత్యేకాధికారులు .పాలకవర్గాల పదవీకాలం పూర్తయ్యాయని తర్వాత గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వీరు అప్పటికే వారి పనులు, బాధ్యతలో తీరిక లేకుండా. ఉంటున్నారు. ఇలాంటి సందర్భంలో వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు పంచాయతీల పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి నిధులు విడుదల అవుతాయి. జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా గ్రామాలకు విడుదల చేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏడాదికి నాలుగుసార్లు పంచాయతీలకు అందజేస్తున్నారు. ఇక రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. నిధులు సక్రమంగా రాకపోవడం తో అప్పటి పంచాయతీ పాలకవర్గాలే సొంతంగా జేబు నుంచి ఖర్చు చేశారు. అప్పట్లో కొందరు సర్పంచులు అప్పులు కూడా చేశారు.ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీల నిర్వహణకు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయాల్సి వస్తున్నా చాలా గ్రామాల్లో ఇవి సరిపోక కార్మికులకు వేతనాలే ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి.గ్రామ కార్యదర్శులపై భారం.సర్పంచులు, పాలకవర్గాల బాధ్యతలు ముగిసి ఏడాది గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంతో, గ్రామంలోని పని భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సొంతంగా రూ. లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఖాతాల్లో డబ్బులు లేకున్నా పాలనను ముందుకు నెట్టుకొస్తున్న నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడంతో ఆర్థిక భారం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు

# రాజవొమ్మంగి లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులు

## ▶▶రెవెన్యూ పంచాయతీ అధికారులు పై క్రిమినల్ కేసులు వెయ్యాలి

## ▶▶అధికారులు నిర్లక్ష్యం వల్లే ఏజెన్సీ చట్టాలకు తూట్లు

## ▶▶ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను



రాజవోమ్మంగి నవంబర్ 7 (నలుదిక్కులు) మండలంలో మండలంలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా నిర్మాణం జరగటానికి మూలకారుకులు మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులే అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను శుక్రవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. ఒకపక్క అక్రమ కట్టడాలను అరికట్టాలని పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీలో ప్రత్యేక చట్టాలు భూ ఆక్రమిత నిషేధిత చట్టాలు, భూ అక్రమాల నిషేధం కోసం సుప్రీంకోర్టు జారీ చేసిన జీవోలను అమలు చేయకపోవడం వలన నాన్ ట్రైబల్స్ రెచ్చిపోయి విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వ్యాపార సముదా యాలు నిర్మించుకుంటున్నారని ఆయన తెలియజేశారు. అడవిని కాపాడటానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్, లా అండ్ ఆర్డర్ ని అదుపులో ఉంచడానికి పోలీస్ డిపార్ట్మెంట్, దేశాన్ని కాపాడటానికి మిలటరీ డిపార్ట్మెంట్ నిద్రాహారాలు మానేసి డ్యూటీలు చేస్తారని, కానీ రెవెన్యూ పంచాయతీ ఆదివాసి, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సినటు వంటి




పంచాయతీ, రెవెన్యూ అధికారులు మాత్రం కార్యాలయాల్లో కూర్చొని కాలయాపన చేస్తున్నారని వీళ్ళందరికీ జీతాలు కూడా దండగనని ప్రభుత్వం వీరందరినీ ఏసీ రూములలో కూర్చోబెట్టి పెంచి పోషిస్తుందని ఆయన విమర్శించారు. రాజవొమ్మంగి లోని 99 బిల్డింగ్స్ రోడ్డులో అక్రమ కట్టడాలు నిర్మించిన కరాసు లింగ బాబు, కరాసు వినయ్ ల పై మరియు చట్టాన్ని అమలు చేయని రెవెన్యూ పంచాయతీ అధికారులపై వేటు వేయాలని అలాగే 1/70 చట్టంలోని సవరణ 1978 సెక్షన్ 3(5) ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించి వారిపై చట్టాన్ని అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రోడ్లు పై గుంతల మరమ్మత్తులు వెంటనే చేయాలి

- రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



కరకగూడెం నవంబర్ 7 (నలుదిక్కులు): అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొండంత దూరం ఉందని ప్రజలతో చెలగాటం ఆడుతున్నారనిమండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారుశుక్రవారం బీర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇపినపాక మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు గారి ఆదేశాల మేరకు కరకగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య రావుల సోమయ్య మాట్లాడుతూబయ్యారం కరకగూడెం తాడ్వాయిప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుందని రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆక్షేపించారు జిల్లా మంత్రులు వెంటనే స్పందించి డిఎంఎఫ్ టి సిఎస్ఆర్ నిధుల నుండి రోడ్ల పై ఏర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని హెచ్చరించారుఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు అక్కిరెడ్డి వెంకటరెడ్డి రేగా సత్యనారాయణ బైరిశెట్టి చిరంజీవి పోగు వెంకటేశ్వర్లు బుడగం రాము గుడ్ల రంజిత్ అత్తె సత్యనారాయణ నిట్టా ఏడుకొండలు మాజీ సర్పంచులు ఊకే రామనాథం పాయం నరసింహారావు కొమరం విశ్వనాథం కొమరం శ్రీను భూక్య అర్జున్ గొగ్గల నారాయణ పోగు ఎల్లగౌడ్ పఠాన్ యాకుబ్ ఖాన్ ఈసం సమ్మయ్య పులి శ్రీధర్ గుమ్మడివెల్లి ప్రసాద్ భాస్కర్ యలగొండ శ్రీను తోలెం రామారావు మలకం వెంకటేశ్వర్లు గుర్రం లాలు సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిద్ధి సునీల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

## అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ, ఐ ఏ ఎస్



పాల్వంచ నవంబర్ 7 (నలుదిక్కులు ) పాల్వంచ పట్టణంలోని బొల్లోరి గూడెం లో గల ప్రాథమిక పాఠశాల, మూడు అంగన్వాడీ కేంద్రాలను అలాగే మండలంలోని జగన్నాధపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కలెక్టర్ ట్రైని సౌరబ్ శర్మ ఐఏఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బొల్లోరు గూడెం ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు మాత్రమే హాజరవ్వడం గమనించి ప్రధానోపాధ్యాయుడిని గైర్హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిరోజు మాట్లాడి, తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ (ఎఫ్ ఆర్ ఎస్) అటెండెన్స్ గురించి కేటాయించిన ట్యాబ్ వినియోగించకపోవడం పై ప్రశ్నించడం జరిగినది. సిమ్ కార్డు లేకపోవడంతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలిని దానికి సంబంధించిన రిపోర్టు సమర్పించాలని ఆదేశించడం జరిగినది.స్వచ్ఛత 5.0 లో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించడం జరిగినది . మధ్యాహ్న భోజనం కొంత మంది విద్యార్థులు ఇంటి దగ్గర నుండి తీసుకురావడంపై ఆరా తీసి, విద్యార్థులకు నచ్చే విధంగా నాణ్యతతో మెనూ ప్రకారం వంట చేయాలని సూచించారు. అనంతరం జగన్నాధపురం ఉన్నత పాఠశాలనుసందర్శించి, స్వచ్ఛత క్యాంపెయిన్ 5.0లో భాగంగా స్క్రాప్ ను శుభ్రం చేసి పంచాయతీ వారి ద్వారా శుభ్రం చేయించవలసి ఉండగా, అలా జరగకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఐ ఎఫ్ పిలను పరిశీలించి వాటిని రెగ్యులర్ గా వినియోగించక పోవడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించడం జరిగింది. ఐ ఎఫ్ పి ద్వారా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భనలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె సైదులు, ఎన్ సతీష్ కుమార్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు రాజశేఖర్, సి.ఆర్.పి లు గంగరాజు, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు

# దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును

## అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు

## అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



పాల్వంచ నవంబర్ 7,(నలుదిక్కులు): గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు మరియు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్,ఎస్సై సుమన్ మరియు కానిస్టేబుళ్ళు హుస్సేన్,అబ్బురాములు పాల్గొన్నారు

# లంకె బిందెల కలకలం

చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు) : సుజాతనగర్ మండలం సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి వెళ్లే రహదారి పాల్వంచ రేవు బ్రిడ్జి పైన మూలమలుపు వద్ద ఉన్న చేలో లంకె బిందెలు వెలికి తీసినట్టు సమాచారం లంకె బిందెలు వె తికినట్టు సమాచారం ఒక రైతు స్వయంగా తానే లంకె బిందె దులను తీసే వారిని ప్రోత్సహించి తన పొలంలో నిమ్మకాయలుతో క్షుద్ర పూజలు చేసి లంకే బిందెలని వెతికినట్టు పదిమంది వ్యక్తులతోకలిసీ ఈ పన్నాగానికి రైతు పునుకున్నాడని అటుగా వెళ్లే కూలీలు రైతులు గుసగుసలాడుతున్న వైనం ఈ ప్రదేశాన్ని చూసిన కూలీలు రైతులు భయాందోళనకు గురయ్యారు

# వర్క్ షాప్‌లో అల్లి విల్సన్‌కు ఘన నివాళులు



చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు) :కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో సీనియర్ అసిస్టెంట్ క్లర్క్ గా సుదీర్ఘకాలం పనిచేసిన అల్లి విల్సన్ 58 మరణం పట్ల వర్క్ షాప్ అధికారులు కార్మికులు యూనియన్ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అల్లి విల్సన్ గురువారం ఉదయం హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారుఅనంతరం కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో నిర్వహించిన సంతాప సభకు డి జి ఎం క్రిస్టోఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లి విల్సన్ కంపెనీకి ఎంతో మంచి సేవలు అందించారని మంచి నైపుణ్యం గల క్లర్క్ గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన మృతి బాధాకరమని కంపెనీ సిఎండి ఎన్. బలరాం ఆదేశాల మేరకు కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వాటిని జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు మరణించిన విల్సన్ కుటుంబానికి వర్క్ షాప్ తరుపున అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుడి వై ఎస్ ఈ శంకర్ మాట్లాడుతూ విల్సన్ ప్రతిభ గల ఉద్యోగి అని ఆయన మరణం తీరని లోటు అని అన్నారు అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఉపేందర్ బాబు మాట్లాడుతూ అల్లి విల్సన్ ప్రతి ఫైల్‌ను చాలా ఓపికగా క్షుణ్ణంగా పరిశీలించి పంపేవారని మంచి ప్రతిభగల ఉద్యోగి మరణం సంస్థకు చాలా లోటు అని విచారం వ్యక్తం చేశారుకార్యక్రమానికి అధ్యక్షత వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ అల్లి విల్సన్ జనరల్ మజ్దూర్ స్థాయి నుండి తన ప్రతిభతో సీనియర్ అసిస్టెంట్ స్థాయికి ఎదిగారని కార్మికులతో అధికారులతో సమన్వయంతో పని చేసి కంపెనీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు వారి కుటుంబానికి ఏఐటీయూసీ యూనియన్ అండగా ఉంటామని తెలిపారు ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా మాట్లాడుతూ అల్లి విల్సన్ ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండేవారని ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా వారి పిల్లలు కారుణ్య నియామకాలు పొందటానికి ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకునేవారని ఆయన సేవలు మరచిపోలేనివి అని అన్నారుసంతాప సభలో అన్ని సెక్షన్ల కార్మికులు సూపర్వైజర్లు అప్రెంటిస్ ట్రైనీలు పెద్ద ఎత్తున పాల్గొని అల్లి విల్సన్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు

# పెండింగులో ఉన్న వేతనాలని తక్షణమే ఇవ్వాలి టియుసిఐ

ఖమ్మం, నవంబర్ 7,(నలుదిక్కులు) : నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గార్డెన్ సెక్షన్ మరియు రోడ్ డివైడర్ లో పనిచేస్తున్నటువంటి ఇరవై ఐదు మంది కాంట్రాక్ట్ కార్మికులకు గత జూన్ నుండి నేటి వరకు కూడా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య అన్నారుమున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఖమ్మం ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ కు టి యు సి ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చినారు అనంతరం రామయ్య మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగరంలోని ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణాన్ని మరియు పార్కులను శుభ్రపరుస్తూ నగరంలోని పిల్లలకు పెద్దలకు చక్కటి వాతావరణాన్ని కల్పిస్తున్నటువంటి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని పెండింగ్లో ఉన్నటువంటి కాంటాక్ట్ కార్మికుల వేతనాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టియుసిఐ నగర కార్యదర్శి కే. శ్రీనివాస్ నాయకులు కుమారి వీరభద్రం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు




# ఎన్టీఆర్ జిల్లాలో వింత



జగయ్య పేట, నవంబర్ 7,(నలుదిక్కులు) :ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తకెళ్ళపాడు గ్రామంలో ముత్యాల. రజిత రమేశ్ మిరపతోట లో మిరపచెట్టు కు వంకాయలు, టమాటాలు కాసినవి , గ్రామం లోని ప్రజలు చూట్టు ప్రక్కల గ్రామాల వారు తండోప తండాలు గా వచ్చి ఆశ్చర్యం వ్యక్తం

నలుదిక్కులు
జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక
ప్రతిక్షణం - ప్రజల పక్షం

## తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యను పరిష్కరించాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

సూర్యాపేటనవంబర్ 7,(నలుదిక్కులు) : జిల్లా కేంద్రం లో బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో ముఖ్య బీసీ నాయకులతో ధనుంజయ నాయుడు కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు మూతపడ్డాయని ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ తో డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాల యాజమాన్యాలు బంద్ నిర్వహించడం అత్యంత బాధాకరమని గత రెండు సంవత్సరాల కాలంగా వారికి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం సరికాదని, ఉపముఖ్యమంత్రి మధ్యవర్తిత్వం వహించినా ఫలితం లేకుండా పోయిందని, కొన్ని విద్యాసంస్థలు తమ హాస్టల్లో ఉన్న విద్యార్థులను ఇళ్లకు పంపించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోవడంతో వారికి మరో మార్గము లేక సమ్మెకు దిగారని ఫీజు బకాయిలు అడిగితే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం బాధాకరమైన విషయం అని పెద్దన్నలా అండగా ఉండాల్సిన ప్రభుత్వం విజిలెన్స్ పేరుతో



బెదిరించడం సరికాదని ఏవైనా కాలేజీలు ఫీజు రియంబర్స్ మెంట్ దుర్వినియోగం చేశారని ప్రభుత్వ భావిస్తే దాని కారణం కాలేజీ మాన్యాలతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన తహసిల్దార్ కూడా కారణమని ప్రభుత్వం వారిని కూడా బాధ్యులు చేయాలని ఆయన కోరారు సిబ్బందికి జీతాలు ఇచ్చుకునే దుస్థితిలో విద్యాసంస్థలు యాజమాన్యాలు లేవని అలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన విద్య అందించడం ఎలా సాధ్యం అవుతుందని కొత్త ప్రభుత్వ ఏర్పడి రెండేళ్లుగా కావస్తున్నా ఇంతవరకు వారికి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని కాలేజీ యాజమాన్యాల గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 1500 కోట్లు విడుదల చేస్తా మని ముఖ్యమంత్రితో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేస్తాం అన్న హామీ కూడా అమలు కాలేదని సుమారు పదివేల కోట్ల రూపాయలు బకాయి లో ప్రభుత్వం అందులో కనీసం సగం మేరకైనా నిధులు విడుదల చేయాలని గత ప్రభుత్వాలు ఎంతో ఉన్నత ఆశయాలతో చేపట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వ నిర్వీర్యం ప్రభుత్వం చేస్తుందని ఈ ఏడాది విద్యారంగానికి కేటాయించిన23 వేల కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు చేసిందో ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య రావుల సత్యం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ రామిశెట్టి కోటయ్య శీలం రాంబాబు ఉన్నారు

## వందేమాతర గీతం రచించి నేటికి 150 సంవత్సరాలు

### వందేమాతరం గీతం సంస్మరణ కార్యక్రమం

చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు): కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో వందేమాతర గీతం రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతం సంస్మరణ కార్యక్రమమును నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారుసెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల మేరకుమన సింగరేణి సంస్థ నందు వందేమాతర గీతం ఆలాపన చేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ పిలుపు మేరకు కంపెనీ వ్యాప్తంగా వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు అందులో భాగంగా జి.ఎం కార్యాలయములో వందేమాతర గీతం ఆలాపన నిర్వహించారు ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పిలుపు ఇచ్చినా కూడా సింగరేణి ఆచరించి చేయడంలో సింగరేణి ముందు వరుసలో ఉంటుందని అన్నారు బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం అని అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడిందని స్వాతంత్ర్యం వచ్చిన



తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందని ఇది 1870లలో ఆయన 1875 నవంబరు 7న వ్రాయబడిందని ఆయన బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగంగా 1882లో మొదటిసారి ప్రచురించబడిందని జనవరి 24 1950న భారత రాజ్యాంగ సభ దీనిని జాతీయ గీతంగా స్వీకరించిందని దీనికి జన గణ మన'తో సమానమైన హోదా ఇవ్వబడిందని కార్యక్రమం లో హాజరైన ఉద్యోగులకు తెలియజేశారు ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి మల్లికార్జునరావు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు ఎజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు డిజిఎం ఐ.ఈ ఎన్.యోహన్ మరియు ఇతర వివిధ విభాగాల అధిపతులు అధికారులు మరియు సిబ్బంధి హాజరయ్యారు

## ఘనంగా వందేమాతరం గీతా లాపన.



కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణం, నవంబర్ 7, (నలుదిక్కులు) : కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో శుక్రవారం నాడు వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించాలనే ఉద్దేశంతో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతాలాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుద్ధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరం

- రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ
- వ్యవస్థాపకులు ఎం.డి రజాక్ అండ్ బ్రదర్స్

చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు):రుద్రంపూర్ వారి సహకారంతో జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఖమ్మం శరత్ వ రా క్స్ వి జ న్ వ ం రి య ం ం హైదరాబాద్హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ది. 07/11/20025 శుక్రవారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచితంగ మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు హ్యాండ్లూమ్ టెక్స్టైల్ అడిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆఫ్రిద్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాము పాల్గొని వారి చేతుల




మీదుగా ఉచిత కంటి పరీక్షలు ప్రారంభించడమైనది ఈ కార్యక్రమంలో జిఎం శాలెం రాజు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి మనకున్న దాంట్లో పేదలకు దానం చేసి సేవ గ ు ణ ం అలవర్చుకున్న రజాక్ అండ్ బ్రదర్స్ కుటుంబ స భ్యులకు అభినందించడం జరిగింది అలాగే రజాక్ మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపిన సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్ ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్ అభిలాష్,జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి లక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు ఎస్కె గౌస్ ఎండి సత్తార్ పాష భీముడు పోచం శ్రీనివాస్ మోహన్ రెడ్డి ప్రభాకర్ దాసరి రవీందర్ పంచాయతీ సెక్రెటరీ నరేందర్ నాగరాజు కుమార్ బడే రమేష్, కొలిపాక సత్యనారాయణ సి.డి రమేష్ జక్కుల సత్యనారాయణ చిరంజీవి రాజేశ్వరరావు రాము రవి కొలుగురి రాజశేఖర్ రామారావు మిత్రులు, శ్రేయోభిలాషులు రుద్రంపూర్ గౌతమ్ పూర్,ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సామూహిక వందేమాతరం గీతాలాపన



చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు):సింగరేణి ప్రధాన కార్యాలయం నందు 10.00 గంటలకు వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భం గా జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు అధికారులు మరియు ఉద్యోగులు అందరూ కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేశారుఈ సంధర్భముగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తముగా నిర్వహించే సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించాలనే కార్యక్రమం లో భాగముగా ఈ రోజు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో ఉదయం 10.00 గంటలకు సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వాతంత్రోద్యమ సమయం లో భారతీయులను ఏకధాటిపై తేవటం లో ఈ గీతం ఎంతో ముఖ్య పాత్ర వహించినది అని మాతృభూమిని కీర్తిస్తూ సాగే ఈ గేయాన్ని ప్రముఖ గేయరచయిత బంకిం చంద్ర చటర్జీ నవంబర్7, 1875 న రాశారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు జిఎంసోలార్ బి.సీతారామం జిఎం ఐ అండ్ పిఎం ఎం.శ్రీహరి జిఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు ఎస్ఓటు డైరక్టర్ ఆపరేషన్స్ బి.రవీందర్ డిజిఎం పర్సనల్ లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ కార్పోరేట్ లోని వివిధ విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు): నవంబర్ 16 ఆదివారం రోజున కొత్తగూడెం లో జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు మాట్లాడుతూ తేదీ.16.11.2025 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు కొత్తగూడెం క్లబ్ ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన మెగా జాబ్ మేళా జరగనుందని ఈ జాబ్ మేళా కార్యక్రమము ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో మరియు కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుందని ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారునిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారుఈ జాబ్ మేళాలో పదవ తరగతి ఇంటర్ ఐటీఐ డిప్లొమా డిగ్రీ, ఇంజనీరింగ్ ఎంబీఏ పీజీ ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు ఆధార్ కార్డు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారుఅలాగే మెగా జాబ్ మేళా ం ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున రావు ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి ఎజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు డిజిఎం ఐఈ ఎన్ యోహాన్ డివై పిఎం జి హరీష్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

మణుగూరు నవంబర్ 7(నలుదిక్కులు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు లోని స్థానిక పార్టీ కార్యాలయంలో బత్తుల. వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సమ సమాజం కావాలని, ధనిక, పేద బేధం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలలు కని అందుకోసం తమ జీవితాలను త్యాగం చేసి ఎంతోమంది అమరవీరులయ్యారని అన్నారు. అమరులు ఏ ఆశయం కోసం అయితే పోరాడి అమరులయ్యారో ఆ ఆశయ సాధన కోసం మనమంతా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కాంపాటి పృథ్వీ, నాయకులు సంజీవరెడ్డి, జానయ్య, మిట్టపల్లి రాజేందర్ మల్లెల. రామయ్య జే. యాకయ్య, సతీష్, నరసింహారావు, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ద్వితీయ స్థానం.




కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణం, నవంబర్ 7,(నలు దిక్కులు): శుక్రవారం రోజున టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు,యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు.మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సూరేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్,

# మడిపల్లి గ్రామంలో మహిళ అదృశ్యం.



కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, నవంబర్ 7, (నలు దిక్కులు):తేదీ 7 11 2025 శు క్రవారం అంబాల పోచయ్య (తండ్రి రాయమల్లు, గ్రామం మడిపల్లి) తన కూతురు అంబాల నిర్మలకి ఆరు సంవత్సరాల క్రితం అంబాల రాజు (వయసు 32) వివాహం కాగా ఒక పాప పుట్టిన తర్వాత తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో అప్పటినుండి తన తల్లిగారిల్లు ఆయన మడిపల్లిలో ఉంటూ మానసికంగా కృంగిపోయిందని తేదీ 5 11 2025 రోజున సాయంత్రం ఐదు గంటలకి ఇంట్లో నుండి ఎవరికి ఏం చెప్పకుండా వెళ్ళిపోయిందని అప్పటినుండి ఊరిలో, తమ బంధుమిత్రుల వద్ద తన కూతురు ఆచూకీ కోసం విచారించగా ఎక్కడ దొరకలేదని జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు

# విజయవంతంగా ముగిసిన ఉచితవైద్య శిభిరం



కరీంనగర్ జిల్లా, నవంబర్ 7, (నలు దిక్కులు): జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఓ ప్రైవేటు ఫర్టిలిటీ సెంటర్ సహకారంతో పెళ్లయి పిల్లలు కానీ దంపతుల కొరకు కొత్తపల్లి వార్డు కార్యాలయలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 20 మంది వరకు పెళ్లయి కొన్ని సంవత్సరాలు గడిచినా కాని వివిధ కారణాల చేత పిల్లలు కలుగని దంపతులు వచ్చి ఈయొక్క ఉచిత వైద్య శిభిరాన్ని ఉపయోగించుకున్నారు. వీరికి ఫర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ వి మీనశ్రీ రోగుల యొక్క సమస్యలు విని వారికి వివిధ రకాల పరీక్షలు చేసి అందుకు సంబంధించిన పరీక్షలు రాశారు, ఉచిత వైద్య శిభిరంలో చూపించుకున్న దంపతులకు సుమారు 7500 రూపాయల పరీక్షలు కేవలం 1000 రూపాయలకే చేశారు. వారి పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా వారికి పూర్తి ట్రీట్మెంట్ ఉంటుందని తెలిపారు,ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ మాట్లాడుతూ మా సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 మంది దంపతులకు ఉచితంగా వైద్యం అందించినందుకు సంతోషంగాఉందన్నారు. ప్రథమ చికిత్స వైద్యులంటే సేవాభావం కలవారని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి ప్రథమ చికిత్స వైద్యులను గుర్తించి తగిన శిక్షణలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రథమ చికిత్స వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించినందుకు ఫర్టిలిటి సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్, మాజీ వార్డు సభ్యులు వాసాల రమేష్, గున్నాల రమేష్, ఫర్టిలిటి సెంటర్ మార్కెటింగ్ మేనేజర్ అన్వర్ హుస్సేన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జూలూరుపాడు జడ్పీటిసి ఎస్సి కి వచ్చేనా?




జూలూరుపాడు, నవంబర్ 07, (నలుదిక్కులు): మండలం ఏర్పాటు నుండి జడ్పిటిసి గా ఎస్సీలకు అవకాశం రానటువంటి పరిస్థితులు నిండుగా కనపడుతూ ఉన్నది దళితులంటేనే ఎనకబడినటువంటి జాతులు ఆ జాతులకు రాజకీయ చైతన్యం రావటమే అరుదు అలాంటిది మండలం ఏర్పాటు నుండి ఇంతవరకు దళితులకు మండల జడ్పిటిసి గా అవకాశం రాకపోవడం అనేది మండల వ్యాప్తంగా ఉన్న దళితుల్లో ఆందోళన కలిగిస్తుంది అంటూ కొందరు దళిత మేధావులు చర్చించుకుంటున్నారు జడ్పిటిసి అవకాశం ఓసీలకు బీసీలకు ఎస్టీలకు రాగా ఇంతవరకు ఎస్సీలకు రాకపోవడమే దళితులు రాజకీయపరంగా ఎదగక పోవటానికి ఒక కారణం అంటూ చర్చలు జోరుగా సాగుచున్నవి ఏది ఏమైనాప్పటికీ హైకోర్టు ఇచ్చినటువంటి గైడెన్స్ ప్రకారంగా పాత రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల జరుపుకోండి అన్న లాసిపోయేది దళితులే కొత్తగా వచ్చినటువంటి రిజర్వేషన్ ప్రకారంగా ఎన్నికలు జరిగితే లాస్ పోయేది దళితులే అంటూ మండల వ్యాప్తంగా ఉన్న కొందరు మేధావులు చర్చించుకుంటున్నారు మండల జడ్పిటిసి ఎస్సీలకు అవకాశం ఇస్తేనే ఎస్సీలు రాజకీయపరంగా ఎదిగే అవకాశం ఉంటుంది అంటూ కొందరు మేధావులు తెలుపుతున్నారు చూడాలి మండల జడ్పిటిసిగా దళితులకు అవకాశం ఇచ్చి దళితులను రాజకీయ చైతన్యవంతులుగా చేసేనా? రాజకీయ చైతన్యం అవగాహన లేని వ్యక్తులుగా దళితులను మిగిలిచేయినా? వేచి చూడాలి

# ఏరియా సమస్యలు వెంటనే పరిష్కరించాలి హెచ్ఎంఎస్

చుంచుపల్లి నవంబర్ 7 (నలు దిక్కులు): కొత్తగూడెం ఏరియాలో పనిచేసే జనరల్ అసిస్టెంట్ చాలా కాలంగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ కౌన్సిలింగ్ ను వెంటనే ఏర్పాటు చేసి ఏరియాలో గల సర్ఫేస్ ఖాళీలను సీనియార్టీ ప్రాతిపదికన ఈ ఏరియా కార్మికులతో మాత్రమే నింపాలి అని ప్రధానమైన డిమాండ్ తో జిఎం గారికి మెమోరాండం అందజేయడం జరిగింది. అదే రకంగా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ అన్ఫిట్ వారసులకు పోస్టింగ్ల విషయంలో జాప్యాన్ని విడనాడి వెంటనే పోస్టింగ్లు కల్పించాలి అదే రకంగా సత్తుపల్లి సమంత ఓ అండ్ ఎం లో ప్రైవేటు వారితో నడుపుతారు అని వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రైవేటు వారితో కాకుండా పర్మినెంట్ కార్మికులతో మాత్రమే సిఎస్పి నడపాలని మరియు రుద్రంపూర్ ఆర్ సి హెచ్ పి నందు ఖాళీలను ఆర్ సి హెచ్ పి నందు విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిఎంకు మెమోరండం అందజేయడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన జిఎం వెంటనే ఇట్టి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది ఇందుకుగాను జిఎం కు హెచ్ఎంఎస్ యూనియన్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ సత్తుపల్లి సమంత పిట్ సెక్రెటరీ కాకా నరసింహారావు కిష్టారం ఫిట్ సెక్రెటరీ మొగిని ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కరీం రుద్రంపూర్ ఆర్ సి హెచ్ పి ఫిట్ సెక్రటరీ పూర్ణచంద్రరావు సొసైటీ డైరెక్టర్ పి వి కే ఫై అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నవీన్ హెచ్ఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ కన్వీనర్ శ్రీనివాస్ బ్రాంచ్ కోఆర్డినేటర్ అజీమ్ వికే ఓ సి నాయకులు ఫాహీమ్ కన్వీనర్ సాయి సందీప్ ఆర్గనైజర్ మోహన్ రావు వర్క్ షాప్ నాయకులు ప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# అవగాహన కార్యకమంలో పాల్గొన్న సీఐ ఎస్ఐ

జూలూరుపాడు, నవంబర్ 07, (నలుదిక్కులు): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు జూలూరుపాడు నందుగల సాధన జూనియర్ కాలేజీలో చైతన్యం యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి మరియు జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.




# ఇల్లంతకుంటలో వందేమాతరం గీతాలాపన.



కరీంనగర్ జిల్లా, ఇల్లంతకుంట మండలం, నవంబర్ 7, (నలు దిక్కులు):ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, జాతీయ గీతం "వందే మాతరం" 150వ వార్షికోత్సవం సందర్భంగా ఇల్లందకుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక దేశభక్తి కార్యక్రమం నిర్వహించబడింది. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన ఈ గీతానికి నివాళి అర్పించడం, జాతీయతా భావాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని ఈ దేశభక్తి కార్యక్రమంలో ఇల్లందకుంట పోలీస్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, అంబేద్కర్ చౌరస్తాలో "వందే మాతరం" ను సామూహికంగా గానం చేశారు



# స్టేట్ కళా ఉస్తవ్ సత్త చాటినా గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్ లో రెండవ స్థానం కైవశం చేసుకున్న శ్రీ వైష్ణవి

స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్,రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం, సర్టిఫికెట్ అందుకున్న శ్రీ వైష్ణవి

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7,(నలుదిక్కులు): నియోజకవర్గం స్థానిక పాల్వంచ నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది గత నెలలో కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకొని స్టేట్ కళా ఉస్తవ్ కి సెలెక్ట్ అయ్యింది నిన్న హైదరాబాద్ లో వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి




ద్వితీయ స్థానం గెలుచుకొని అందరి ప్రశంశలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్ మరియు రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నరు ఇట్టి కార్యక్రమములో తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్,అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్ లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది మా అమ్మాయి సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ వస్తుంది రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, నవభారత్ స్కూల్ యాజమాన్యం ప్రశంలు తెలిపి అభినందించారు వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్థిని విద్యార్థులకు వైష్ణవి స్ఫూర్తిగా నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు

# ఘనంగా క్రీడ పోటీలు

పాల్వంచ నవంబర్ 7 (నలు దిక్కులు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ పరిధిలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో పాల్వంచ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్, అల్ కౌసర్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, స్వాతి స్కూల్, విజ్ఞాన్ స్కూల్, ఇందిరా ప్రియదర్శిని స్కూల్, సిద్ధార్థ స్కూల్, హరిత స్కూల్, ఎయిమ్స్ లీడ్స్ స్కూల్, త్రివేణి స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు ఎం. కృష్ణ, ఎస్.కే. సొందు, ముర్తుజ ఆలీ ఖాన్, జి.రాజు, సుమ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, బండి లక్ష్మణ్, జమీర్, నాగభూషణం, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# గంట రాధా ఆధ్వర్యంలో చీరలు పంపిణీ.



మణుగూరు నంబరు 7 (నలు దిక్కులు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిచీరల పంపిణీ కార్యక్రమం పూర్తయ్యాక స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగాఆ గ్రామంలో రోడ్డు పక్కన చెత్తాచెదారం శుభ్రం చేయించడం జరిగినది. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గోత్తి కోయ గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు చేయడం నేను పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను నేను స్వచ్ఛందంగా చేసే ఈ గిరిజన ఆదివాసి గోత్తి కోయ కష్టాలను చూసి నా మనసు చలించీ పోయింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ గోత్తి కోయ బిడ్డల కష్టాలను గుర్తించి కరెంటు లైన్ లు, రోడ్లు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా, కుమ్మరిగూడెం గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మంత్రి సీతక్క ఎమ్మెల్సీ విజయశాంతి లతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు సునాయాసం-కొత్వాల

పాల్వంచ నవంబర్ 7 (నలుదిక్కులు) జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయచున్న వి.నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క),రాష్ట్ర శాసనమండలి సభ్యులు విజయశాంతి లు బోరబండ డివిజన్లో విస్తృత ప్రచారం గావించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లో శు క్రవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచ సుజాతనగర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమైనదని కొత్వాల



అన్నారు. అన్నీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నవీన్ యాదవ్ కి ప్రజలు, మహిళలు మద్దతు తెలుపుతున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్,కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు,రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు,ఎస్ కే అబీద్,చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భారత గడ్డ పైన సిపిఐ కి వందేళ్ల చరిత్ర

- భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు
- డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- 40 దేశాల నుంచి హాజరుకానున్న ప్రతినిధులు
- గ్రామ గ్రామాన విరిగా ఆర్థిక ఆర్థిక విరాళాలు ఇవ్వండి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనండి
- సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు

పాల్వంచ నవంబర్ 7 (నలుదిక్కులు) మండలం కిన్నెరసాని రాజాపురం యానంబైల్ పంచాయతీలో . ఇంటింటికి సిపిఐ ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిందని సిపిఐ కి భారత గడ్డపైన వందేళ్ల చరిత్ర .. ఉన్నది. వందేళ్లు పూర్తి చేసుకున్నది. భారతదేశవ్యాప్తంగా వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని. ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభ ప్రచారాన్ని నిర్వహిస్తూ ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో ప్రజలంతా ఎర్రదండై




కదిలి లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా జిల్లా సమితి.సభ్యులు. ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు మండల కార్య వర్గ సభ్యులు. రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర అప్పారావు ఎస్.కె కాసిం శెట్టిపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు